RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

లాల్‌దర్వాజ బోనాలకు ఘనంగా ఏర్పాట్లు: జోగినులకు గుర్తింపు కార్డులు ఇస్తామన్న మంత్రి పొన్నం ప్రభాకర్ 2


| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 184 | ఆగస్టు 04 మంగళవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 184 | August 04 Tuesday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


## నిమ్స్‌లో వెయ్యి రోబోటిక్ సర్జరీలు పూర్తి

### వైద్య బృందాన్ని అభినందించిన మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్ జనసంఘర్షణ**
హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) వైద్యరంగంలో మరో అరుదైన ఘనతను సాధించింది. కేవలం రెండున్నర ఏళ్ల స్వల్ప వ్యవధిలోనే రికార్డు స్థాయిలో 1,000 రోబోటిక్ శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసినట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్ వెల్లడించారు. సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి ఈ మైలురాయికి సంబంధించిన వివరాలను తెలియజేయగా, నిమ్స్ డైరెక్టర్‌తో పాటు ఈ శస్త్రచికిత్సలలో పాల్గొన్న వైద్యులు, నర్సింగ్ అధికారులు,

➤ మిగతా 2వ పేజిలో..

## రాంచీలో ఉద్ధృతమైన జేపీఎస్‌సీ పేపర్ లీక్ నిరసనలు



**రాంచీ జనసంఘర్షణ**
ఇటీవల దేశ రాజధానిలో జరిగిన నీట్ పేపర్ లీక్ ఆందోళనల తరహాలోనే, ప్రస్తుతం ఝార్ఖండ్‌లోనూ విద్యార్థుల నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జ్రీూజ) నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీ జరిగాయనే ఆరోపణలతో రాజధాని రాంచీ వేదికగా అభ్యర్థులు పెద్దఎత్తున పోరాటబాట పట్టారు. ఇటీవల జేపీఎస్‌సీ ఫలితాలు వెలువడిన అనంతరం, లీకేజీకి సంబంధించిన ఆధారాలను ముఖ్యమంత్రికి సమర్పించినప్పటికీ ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోవడంతో విద్యార్థులలో తీవ్ర తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ావీ= షీట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన తర్వాతే యంత్రాంగం స్పందించిందని, తరచూ జరుగుతున్న ఇలాంటి ఘటనల వల్ల తమ భవిష్యత్తు నాశనమవుతోందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఈ క్రమంలోనే నియామక ప్రక్రియల్లో పారదర్శకత, సంస్థాగత సంస్కరణలు కోరుతూ విద్యార్థి నాయకుడు దేవేంద్రనాథ్ మహతో రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో ఆదివారం నిరాహార దీక్షకు దిగారు. ఇటీవల జరిగిన ప్రిలిమినరీ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని, లీకేజీ వ్యవహారంపై సీబీఐతో నిష్పాక్షిక విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, టి.డి.పి.ఎల్ ద్వారా నిర్వహించిన పరీక్షలను సైతం సమీక్షించాలని, నిందితులకు కఠిన

➤ మిగతా 2వ పేజిలో..

## ప్రధాని మోదీపై మైనర్ బాలిక వ్యాఖ్యల వ్యవహారం

### కేసును కొనసాగించబోమని ఢిల్లీ పోలీసుల ప్రకటన

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
నీట్ పేపర్ లీక్ ఆందోళనల సమయంలో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ఒక మైనర్ బాలికపై నమోదైన కేసును ఇకపై కొనసాగించబోమని ఢిల్లీ పోలీసు వర్గాలు వెల్లడించాయి. దేశ ప్రధాని పదవిని అగౌరవపరిచేలా, శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఆ వ్యాఖ్యలు ఉన్నాయన్న ఫిర్యాదుతో మొదట నోయిడా పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఆ తర్వాత తదుపరి చర్యల కోసం దానిని ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. అయితే, ఆ బాలిక వయస్సు 15 ఏళ్లేనని, కానీ ఎఫ్ఐఆర్‌లో 25 ఏళ్లుగా పొరపాటున పేర్కొన్నారని ఆమె తల్లి స్పష్టం చేశారు. జంతర్‌మంతర్ నిరసన ప్రదేశంలో ఇతరుల ప్రభావానికి లోనై తెలియక అలాంటి భాష వాడానని, అది తన చివరి తప్పిదమని చెబుతూ ఆ బాలిక క్షమాపణలతో కూడిన వీడియోను విడుదల చేసింది. ఈ క్రమంలో తప్పుదారి పట్టిన పిల్లలను క్షమించాలని, వారిని శిక్షించి కోర్టుల చుట్టూ తిప్పడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా ఉదారత చాటుకున్నారు. ప్రధాని స్వయంగా



➤ మిగతా 2వ పేజిలో..

## సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల్లో ముగింపు ఘట్టం

### రంగంలో భవిష్యవాణి వినిపించిన మాతంగి స్వర్ణలత



**సికింద్రబాద్ జనసంఘర్షణ**
సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. వేడుకల్లో భాగంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన 'రంగం' కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో భక్తుల కోలాహలం నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పచ్చికుండపై నిలబడి భవిష్యవాణి వినిపించిన మాతంగి స్వర్ణలత, ప్రజల ప్రవర్తనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఇక్కడికి సంతోషంగా రాలేదని, కోపంతో వచ్చానని స్పష్టం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం తన విగ్రహ ప్రతిష్టాపన చేపట్లేదని ఆలయ నిర్వాహకులపై అసహనం వ్యక్తం చేయడంతో పాటు, తన ఆదేశాలను ప్రజలు ఎవరూ సరిగా పాటించడం లేదని నిలదీశారు. వావివరసలు లేకుండా జరుగుతున్న ఘోరాలపై మండిపడుతూ, అటువంటి పనులు చేసే వారిని వదిలిపెట్టనని తీవ్రంగా హెచ్చరించారు. బోనాల చివరి ఘట్టమైన భవిష్యవాణిని వినేందుకు భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ప్రజలు ఏ ఆపదలో ఉన్నా తాను కాపాడుతున్నప్పటికీ, వారి తప్పుడు చర్యలే తనకు ఆగ్రహాన్ని తెప్పిస్తున్నాయని స్వర్ణలత భవిష్యవాణిలో పేర్కొన్నారు. రాబోయే కాలంలో ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని

➤ మిగతా 2వ పేజిలో..



## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
సుప్రీంకోర్టులో ప్రతిపాదిత న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు ఉద్దేశించిన సవరణ బిల్లుకు లోక్‌సభ సోమవారం రోజున ఆమోదముద్ర వేసింది. దేశ అత్యున్నత నాయస్థానంలో ప్రధాన

➤ మిగతా 2వ పేజిలో..

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
04 మంగళవారం, ఆగస్టు 2026

# రాంచీలో ఉద్ధృతమైన జేపీఎస్‌సీ పేపర్ లీక్ నిరసనలు

**మొదటిపేజీ తరువాయి..** శిక్ష పడే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ స్వయంగా వచ్చి తమతో చర్చలు జరిపి డిమాండ్లను ఆమోదించే వరకు ఈ ఆమరణ దీక్ష కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఆందోళనలకు కాక్రోచ్ జనతా పార్టీ (జజీపా) తన పూర్తి మద్దతును ప్రకటించింది. విద్యార్థుల నిరసనకు తోడ్పాటునందిస్తామని, వారి న్యాయమైన డిమాండ్లకు అండగా ఉంటామని ఆ పార్టీ నేత అభిజీత్ దీప్కే సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశారు. వారాల తరబడి విద్యార్థులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నప్పటికీ పాలకులు, జేపీఎస్‌సీ తగిన చర్యలు తీసుకోకపోవడం బాధ్యతారాహిత్యమని నాయకులు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం జైపాల్ సింగ్ ముండా స్టేడియం వద్ద విద్యార్థుల నిరసనలతో రాంచీలో వాతావరణం అత్యంత ఉద్రిక్తంగా మారింది.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**మొదటిపేజీ తరువాయి..** న్యాయమూర్తితో కలిపి ఉన్న ప్రతినిధుల సంఖ్యను 34 నుండి 38కి పెంచే లక్ష్యంతో గతంలో జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ నూతన బిల్లును సభ ముందుకు తీసుకువచ్చారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య సవరణ బిల్లు-2026ను సభలో ప్రవేశపెట్టి, దాని ప్రాధాన్యతను వివరించారు. సభ ప్రారంభమైన సమయంలో నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ ఉదంతం, రామమందిర విరాళాల నిధుల దుర్వినియోగం వంటి ఆరోపణలపై ప్రతిపక్ష సభ్యులు తీవ్ర స్థాయిలో నిరసనలు తెలుపుతూ నినాదాలు చేశారు. బిల్లుపై మాట్లాడాల్సిందిగా స్పీకర్ ఓం బిర్లా కోరినప్పటికీ, విపక్షాల గందరగోళం తగ్గకపోవడంతో సభాపతి నేరుగా ఓటింగ్ నిర్వహించారు. దీంతో ఆర్డినెన్స్ జారీని వ్యతిరేకిస్తూ విపక్షాలు ఇచ్చిన తీర్మానాన్ని మూజువాణి ఓటుతో తోసిపుచ్చిన సభ, ఎలాంటి చర్చ లేకుండానే ఈ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపి, అనంతరం సభను వాయిదా వేసింది.

## మహంకాళి ఆలయం వద్ద జోగినిలకు అవమానం

### జోగినిలను అడ్డుకోవడంపై ఆలయం ముందు ఆందోళన

### ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడ్డ జోగిని శ్యామల

**హైదరాబాద్ :** ఉజ్జయిని మహంకాళి ఆలయంలో అధికారుల నిర్లక్ష్యంపై జోగిని శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరం వచ్చినప్పుడే జోగినిలను ప్రభుత్వం గుర్తు చేసుకుంటుందని ధ్వజమెత్తారు. బోనాల సందర్భంగా జోగినిలకు కనీస ఏర్పాట్లు కూడా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆలయ సిబ్బంది జోగినిలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల అత్యుత్సాహం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని జోగిని శ్యామల ఆగ్రహించారు. ఉదయం నుంచే గేట్ల వద్ద పోలీసులు జోగినిలను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా జోగినిలను అవమానించారని దుయ్యబట్టారు. ఆలయ కమిటీ జోగినిలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు కనీసం జోగినిలని అని కూడా చూడకుండా బయటకు ఎందుకు నెట్టేశారని ప్రశ్నించారు. జోగినిలకు గౌరవం, ప్రత్యేక ఏర్పాట్లు కల్పించాలని ప్రభుత్వాన్ని జోగిని శ్యామల కోరారు. ఈ క్రమంలో ఉజ్జయిని మహంకాళి ఆలయం ముందు జోగినిలు సోమవారం ధర్నా చేపట్టారు. ఆదివారం బోనాల వేడుకల్లో జోగినిలను అవమానపరిచారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే జోగిని శ్యామలను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు జోగినిలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. బ్యారికేడ్లు తొలగించుకుని మహంకాళి ఆలయంలోకి జోగినిలు ప్రవేశించారు. మహంకాళి ఆలయం ముందు జోగినిల ఆందోళనతో ఆలస్యంగా రంగం కార్యక్రమం ప్రారంభమైంది. జోగినిల ఆందోళనతో అమ్మవారి ఆలయం ముందు గందరగోళ వాతావరణం నెలకొంది. జోగినిలను చర్చలకు పిలిచి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండోమెంట్ ఉన్నతాధికారులు మాట్లాడారు. ఆందోళనను విరమించాలని జోగినిలను మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

## నిజామబాద్ జిల్లాలో ఆస్పత్రుల అభివృద్ధి

### వైద్యరంగం బలోపేతం చేసే విధంగా చర్యలు

### అధికారులతో సమీక్షించిన మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్,** నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రుల మౌలిక వసతుల అభివృద్ధి, కొత్త భవనాల నిర్మాణం, వైద్య పరికరాల అందుబాటు, అవసరమైన సిబ్బంది నియామకం, పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నిజామాబాద్ ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. నిజామాబాద్ జిల్లాలో ఆరోగ్య సేవల పనితీరుపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో పాటు జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జనరల్ ఆస్పత్రి పనితీరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు సహా సిబ్బంది అందుబాటు, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై మంత్రి విస్తృతంగా చర్చించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు(సీహెచ్‌సీలు), సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణపై అధికారులను ప్రశ్నించి అవసరమైన సూచనలు చేశారు. ఆరోగ్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు.

# నిమ్స్‌లో వెయ్యి రొబోటిక్ సర్జరీలు పూర్తి

**మొదటిపేజీ తరువాయి..** సహాయక సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్యాన్ని సామాన్యులకు సైతం అందుబాటులోకి తెవడంలో నిమ్స్ కీలక పాత్ర పోషిస్తోందని, ఇటీవలే 2,000 కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు పూర్తి చేసుకోవడంతో పాటు ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల ఘనత సాధించడం ప్రభుత్వ వైద్య రంగ సామర్థ్యానికి నిదర్శనమని కొనియాడారు. దక్షిణ భారతదేశంలోనే ప్రభుత్వ రంగంలో తొలిసారిగా రొబోటిక్ కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించిన కేంద్రంగా నిమ్స్ నిలిచిందన్నారు.

ముందుముందు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ప్రపంచ స్థాయి వైద్యాన్ని అందించేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని మంత్రి వివరించారు. ప్రస్తుతం నిమ్స్‌తో పాటు ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలోనూ రొబోటిక్ సర్జరీలు జరుగుతున్నాయని, త్వరలోనే నిర్మాణంలో ఉన్న కొత్త టిమ్స్ ఆసుపత్రులు, గాంధీ, నూతన ఉస్మానియా ఆసుపత్రుల్లో అత్యాధునిక రొబోటిక్ ఆపరేషన్ థియేటర్లను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఇప్పటివరకు చేపట్టిన వెయ్యి రొబోటిక్ సర్జరీల్లో యూరాలజీ విభాగంలో 590, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీలో 248, సర్జికల్ ఆంకాలజీలో 162 ఆపరేషన్లు నిర్వహించినట్లు నిమ్స్ డైరెక్టర్ వివరించారు. ఈ సర్జరీలలో 90 శాతానికి పైగా ఉచితంగా ఆరోగ్యశ్రీ, సీఎంఆర్‌ఎఫ్ (జవీ=ఖీ) ద్వారా చేయడం విశేషమని, దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహకు, సమన్వయంతో పనిచేసిన వైద్య సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులపై నమోదైన కేసులు వెనక్కి

### ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు

### సుప్రీంకోర్టుకు వివరించిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ :** జంతర్‌మంతర్ వద్ద గత నెలలో విద్యార్థుల ఆందోళనల సందర్భంగా నమోదైన ఎఫ్‌ఐఆర్ ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. విద్యార్థులపై నమోదైన కేసులను ముందుకు తీసుకెళ్లబోమన్న తమ హామీకి కట్టుబడి ఉన్నామని ధర్మాసనానికి కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ హామీని అత్యంత బాధ్యతగా అమలు చేయాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం, ప్రభుత్వం కోర్టుకు ఇచ్చిన హామీ కేవలం మాటల్లోనే కాకుండా ఆచరణలోనూ కనిపించాలని పేర్కొంది. గతంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా విద్యార్థులపై అనవసరమైన చట్టపరమైన చర్యలు కొనసాగించకూడదని సూచించింది. విద్యార్థులపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని ఇప్పటికే సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే నమోదైన ఎఫ్‌ఐఆర్‌ల దర్యాప్తు అంశంపై వివాదం కొనసాగుతుండటంతో, ప్రభుత్వం తన హామీని ఎలా అమలు చేస్తుందనే అంశంపై కోర్టు దృష్టి సారించింది. ఇక విద్యార్థుల ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్న సీజేపీ మాత్రం ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అన్ని ఎఫ్‌ఐఆర్‌లను పూర్తిగా ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తోంది. హామీలు అమలు కాకపోతే దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించింది.

## కోమటిరెడ్డి రాజకీయ వైరాగ్యం

### ఆయన మాటలపై జిల్లా రాజకీయాల్లో చర్చ

### ఓటమి భయంతోనే ఈ వ్యాఖ్యలని బిఆర్ఎస్ విమర్శలు

**నల్లగొండ** నల్లగొండ జిల్లా రాజకీయాల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర కలకలం రేపుతున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడంపై ఆయన స్పందిస్తూ తన మనసులోని మాటను బహిరంగంగా వెల్లడించారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని నల్లగొండ ప్రజలు మాట ఇస్తేనే తాను పోటీ చేస్తానని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల నుంచి అలాంటి గ్యారెంటీ లేదా హామీ లభించకపోతే తాను ఎన్నికల బరి నుంచి తప్పుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, రాబోయే ఎన్నికల్లో తాను స్వయంగా ప్రచారానికి రాకపోయినా, నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని, అందించిన సేవలను చూసి ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో చర్చగా మారాయి. అయితే ఓటమి భయంతోనే కోమటిరెడ్డి ముందే జాగ్రత్త పడుతున్నారని బిఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎలాగూ గెలవదని, మళ్లీ అధికారంలోకి రావడం కాదుకదా, ఒక్కో నేతకు డిపాజిట్లు కూడా దక్కవని వ్యాఖ్యానించారు. అయితే సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించినప్పటికీ తనకంటూ సొంత ఇల్లు లేదా అదనపు ఆస్తులేవీ లేవని ఈ సందర్భంగా కోమటిరెడ్డి తెలిపారు. తాను ఇప్పటికీ అద్దె ఇంట్లోనే ఉంటున్నానని, కేవలం పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన భూమి మాత్రమే తనకు ఉందని వివరించారు. అధికారంలో ఉన్నా లేకున్నా తన జీవితం పూర్తిగా ప్రజాసేవకే అంకితమని, స్వార్థ రాజకీయాలకు తాను దూరమని పునరుద్ఘాటించారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే తన లక్ష్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీరు ఇచ్చి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. కంచనపల్లి గ్రామాన్ని మోడల్‌గా అభివృద్ధి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. దోమలపల్లి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తామని తెలిపారు. మూడేళ్లు నల్గొండ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. వారానికి రెండు రోజుల పాటు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# ప్రధాని మోదీపై మైనర్ బాలిక వ్యాఖ్యల వ్యవహారం

**మొదటిపేజీ తరువాయి..** క్షమించడంతో, ఆ బాలికపై నమోదు చేసిన కేసును మూసివేసేందుకు పోలీసులు నిర్ణయించారు. ఈ ఘటనపై బాలిక తల్లి స్పందిస్తూ తన కుమార్తెను క్షమించి గొప్ప మనసు చాటుకున్న ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. జులై 23న పుట్టినరోజు దుస్తుల కోసం బయటకు వెళ్లిన తన కుమార్తె, ఆందోళనకారుల ప్రభావంతో నిరసనల్లో పాల్గొని మాట్లాడిన వీడియో వైరల్ అయిన తర్వాతే తమకు విషయం తెలిసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ముఖం చూపించలేక నివాసాన్ని కూడా మార్చాల్సి వచ్చిందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు ఉన్నప్పటికీ, పెద్దల పట్ల అసభ్యకరమైన భాష వాడటం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. మైనర్లపై సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉంటోందని, అందుకే 18 ఏళ్ల లోపు చిన్నారులకు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల వినియోగాన్ని నిషేధించాలని, వారి దృష్టి కేవలం చదువులపైనే ఉండేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రధాని హామీ మేరకు పోలీసులు కేసును పూర్తిగా కొట్టివేయడంపై ఆమె ఊరట చెందారు.

## లాల్‌దర్వాజ బోనాలకు ఘనంగా ఏర్పాట్లు: జోగినులకు గుర్తింపు కార్డులు ఇస్తామన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్**

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల జాతర సందర్భంగా బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు కీలక విషయాలను వెల్లడించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం అన్ని రంగాల్లో విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈసారి అమ్మవారి దర్శనం కోసం భక్తులు అత్యధిక సంఖ్యలో తరలిరావడంతో కాస్త ఒత్తిడి నెలకొన్నప్పటికీ, దర్శనాలు వేగంగా, సజావుగా జరిగేలా వివిధ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో పనిచేశారని పేర్కొన్నారు.

బోనాల వేడుకల్లో కీలకమైన జోగినుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి స్పష్టం చేశారు. జోగినులకు ప్రత్యేక అధికారిక గుర్తింపుతో పాటు వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేసే అంశాన్ని ప్రభుత్వం ఎంతో సానుకూలంగా పరిశీలిస్తోందని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో వారికి ఎలాంటి కష్టాలు లేదా ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని విధాలా కొండంత అండగా ఉంటుందని వివరించారు. అంతేకాకుండా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జోగినులను కో-ఆప్షన్ సభ్యులుగా నియమించే దిశగా కూడా ఆలోచన చేస్తున్నామని వెల్లడించారు. అమ్మవారి సేవలో నిరంతరం తరించే వారికి మూడు శాఖల భాగస్వామ్యంతో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, గుర్తింపు కార్డుల జారీ అంశంపై సంబంధిత శాఖల మంత్రులతో చర్చించి త్వరలోనే ఆమోదం తెలుపుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## ట్రైనీ ఐపిఎస్ ఉదయ్ కస్టడీ కోరుతూ పిటిషన్

**హైదరాబాద్ :** ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డి కస్టడీ కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఏడు రోజులపాటు కస్టడీకి కోరారు. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు కీలక ఆధారాలు సేకరించారు. ఉదయ్‌కృష్ణారెడ్డి ఫోన్, ల్యాప్‌టాప్‌లను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపారు. మరో ఇద్దరి వాంగ్మూలాలను నమోదు చేశారు. ఈ వ్యవహారంలో ఆర్థిక లావాదేవీల కోణంలోనూ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఇన్‌స్టాలో పరిచయమైన మరో యువతికి ఉదయ్ పెళ్లి ప్రతిపాదనలు పంపినట్లు గుర్తించారు. ఆ యువతి స్టేట్‌మెంట్‌ను ఇప్పటికే పోలీసులు రికార్డు చేశారు. మరోవైపు ఉప్పరపల్లి కోర్టులో ఉదయ్ బెయిల్ పిటిషన్‌పై మధ్యాహ్నం కోర్టు విచారణ చేపట్టనుంది. పోలీసు కస్టడీ పిటిషన్ రేపు విచారణకు వచ్చే అవకాశం ఉంది.


## అసోంలో అమానవీయ ఘటన

### బాలికపై అత్యాచారం..దారుణ హత్య

**గౌహతి :** అస్సాంలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. 15 ఏళ్ల బాలిక అత్యాచారానికి గురై, అతి దారుణమైన స్థితిలో ప్రాణాలు కోల్పోయింది. కుటుంబ సభ్యులే ఆమెను గుర్తించలేని స్థితిలో ఇంట్లో శవమై కనిపించిందని పోలీసు వర్గాలు వెల్లడించాయి. అస్సాంలోని హైలాఖాండీ జిల్లాకు చెందిన ఓ బాలిక కుటుంబ సభ్యులతో కలిసి సమీపంలోని బంధువుల ఇంట్లో ఫంక్షన్‌కు వెళ్లింది. అయితే తన కజిన్‌తో గొడవ కారణంగా తిరిగి ఇంటికి వచ్చేసింది. వేడుక అనంతరం వారు ఇంటికి వచ్చేసరికి తమ కుమార్తెను ఆ స్థితిలో చూసి హతాశులయ్యారు. హత్య చేయడానికి ముందు తమ బిడ్డపై అత్యాచారం జరిగిందని వారు ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆమె తల, ముఖం గుర్తుపట్టలేని విధంగా ఛిద్రమైందని, వ్యక్తిగత అవయవాల్లోకి రాడ్డు చొప్పించారని

# ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయండి

- ఆగస్టు 12న అశ్వరావుపేటలో ముగింపు సభ
- ప్రజా సమస్యల పై పోరాటంలో భాగమే ప్రజా చైతన్య యాత్ర
- అశ్వరావుపేటలో ఇండ్లు కూల్చేసిన నిరుపేదలకు న్యాయం చేయాలి
- పెద్దవాగు ప్రాజెక్టును వెంటనే పునర్నిర్మించాలి
- సిపిఐ అశ్వరావుపేట మండల సమితి జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం




**3-8-2026జన సంఘర్షణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

ఈరోజు అశ్వరావుపేట లోని రజబ్ అలీ భవన్ (సిపిఐ పార్టీ ఆఫీస్) లో సిపిఐ అశ్వరావుపేట మండల సమితి జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శి వగ్గెల అర్జున్ రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం మాట్లాడుతూ.. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజల జీవితం దుర్భరంగా మారింది. నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు నిరంతరం పెరుగుతుండటంతో ప్రజలపై ఆర్థిక భారం రోజురోజుకీ పెరుగుతోంది. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం, ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం, కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను బలహీనపరచడం,రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం లో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. పాలకుల వ్యాపారీకరణ మూలంగా నేడు విద్యా వ్యవస్థ తీవ్రంగా భ్రష్టు పట్టింది. వరుస ప్రశ్న పత్రాల లీకేజ్,నీట్ కుంభకోణాల కారణంగా రాత్రింబవళ్లు కష్టపడి చదివిన పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టు వేయడమే కాకుండా తీవ్ర మనో వేదనతో ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరోవైపు రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తో ప్రవర్తిస్తుంది. నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, సంక్షేమ పథకాల అమలు, పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆశించిన పురోగతి కనిపించడం లేదు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పేదల సాగులో ఉన్న పెండింగ్ పోడు పట్టాలు తక్షణమే జారీ చేయాలని, సీతారామ ప్రాజెక్టు నీటి వనరులను ఈ జిల్లాలో సాగులో ఉన్న భూములకు మళ్లించి ఎక్కడి రైతులకు న్యాయం చేయాలని అర్హులైన పేదలకు ఇందులో స్థలాలు ఇవ్వాలని, అశ్వరావుపేటలో ఇండ్ల కూల్చివేతతో నిరాశ్రయులైన పేద ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఈ ప్రజా చైతన్య యాత్రను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఆగస్టు 6 వ తేదీన ఏడూళ్ల బయ్యారంలో ప్రారంభమయ్యే ప్రజా చైతన్య యాత్ర 12వ తారీకు అశ్వరావుపేటలో ముగియనుంది.కావున ఆగస్టు 12 న అశ్వరావుపేటలో జరిగే ప్రజా చైతన్య యాత్రల ముగింపు సభ కు సిపిఐ నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, అదేవిధంగా సెప్టెంబర్ 1 వ తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ, అశ్వరావుపేట మండల కార్యదర్శి వగ్గెల అర్జునరావు,సిపిఐ అశ్వరావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, మహిళా సంఘం అధ్యక్షురాలు చీపుర్ల సత్యవతి, రోహిణి, శ్రావణి ఏఐటియుసి నాయకులు ముత్తు, చెన్నారావు, సిపిఐ సీనియర్ నాయకులు తోడం బుచ్చప్ప, సయ్యద్ దస్తగిరి,దేరంగుల చిన్నోడు, సాల్వ రవి, నాగేశ్వరరావు, జిన్నయ్య, వెంకటేశ్వరరావు, కొండలరావు, సిపిఐ నాయకులు కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ పేరిట ఆక్రమాణాలు

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)**

ప్రభుత్వ భూమి ఆక్రమణపై గ్రామస్తుల ఆందోళన హెచ్ ఐ ఎస్ ఆరో దర్శన్ ట్రస్ట్పై విచారణకు జిల్లా కలెక్టర్కు మెదక్ జిల్లా హవెలి ఘనపూర్ మండలం పోచారం గ్రామ ప్రజలకు వినతి పత్రం ఇచ్చారు. గ్రామ అవసరాల కోసం ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేశారు.మెదక్ జిల్లా హవేలీఘణాపూర్ మండలం పోచంరాల్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. గ్రామస్తుల వివరాల ప్రకారం, మిరుగుడుపల్లి గ్రామ శివారులో సుమారు 16 ఎకరాలు, సర్జన రెవెన్యూ గ్రామ శివారులో సర్వే నంబర్ 807లో సుమారు 8--9 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. గతంలో ఈ ప్రాంతాన్ని ప్రభుత్వం పర్యాటక ప్రాంతంగా గుర్తించడంతో పాటు పోచారం డ్యాం ముంపు ప్రాంతంగా కూడా ప్రకటించిందని తెలిపారు.ప్రస్తుతం ఈ భూమిని రైతులు పంట కోత సమయంలో ధాన్యం ఆరబెట్టేందుకు, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంగా, గ్రామ పశువులు అటవీ జంతువుల మేత కోసం వినియోగిస్తున్నామని పేర్కొన్నారు.అయితే ఇటీవల ఆరో దర్శన్ ట్రస్ట్, హైదరాబాద్ పేరుతో ఈ ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై గతంలో తహశీల్దార్కు ఫిర్యాదు చేయగా, 2022 సెప్టెంబర్ 20న అధికారులు స్థలాన్ని పరిశీలించి భూమి ప్రభుత్వ భూమి అని నిర్ధారించి ఫెన్సింగ్ పనులను నిలిపివేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ మళ్లీ ఆక్రమణ ప్రయత్నాలు



జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ప్రభుత్వ భూమిపై జరుగుతున్న ఆక్రమణను వెంటనే అడ్డుకుని, సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆ భూమిని పోచమ్మరాల్ గ్రామ ప్రజల అవసరాల కోసం శాశ్వతంగా కేటాయించాలని జిల్లా కలెక్టర్ను గ్రామస్తులు కోరారు.

# కాంగ్రెస్‌లో మూడు దశాబ్దాల సేవ..

- ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబుకు ఎమ్మెల్యే పోచారం ఘన సత్కారం



**వర్ని, ఆగస్టు 3 (జన సంఘర్షణ):**

కాంగ్రెస్ పార్టీకి మూడు దశాబ్దాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న వర్ని ఉమ్మడి మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ కులకర్ణి సురేష్ బాబుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సత్కారం నిర్వహించారు. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 1996 జూలై 29న కాంగ్రెస్ పార్టీలో చేరిన సురేష్ బాబు మూడు దశాబ్దాలుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ జెండాను గౌరవంగా మోస్తూ ప్రజల మధ్యే ఉంటూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, పార్టీ అభివృద్ధిలోనూ ఆయన చూపిన నిబద్ధత ప్రతి కార్యకర్తకు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్న సురేష్ బాబు భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ కార్యదర్శి గోపాల్, పీఏసీఎస్ చైర్మన్ సాయిబాబు, మాజీ ఎంపీటీసీ కలాల్ గిరి, సీనియర్ నాయకులు అబ్దుల్ బారి, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారం గంగాధర్, వార్డు సభ్యులు గంగాధర్, సరిచంద్, నాయకులు మారుతి సేట్, లల్లు తదితరులు పాల్గొని కులకర్ణి సురేష్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ శ్రేణులు ఈ సందర్భంగా సురేష్ బాబు మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానాన్ని కొనియాడుతూ, ఆయన సేవలు మరింత కాలం ప్రజలకు, పార్టీకి అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# మెదక్ పట్టణ పద్మశాలి సంఘం బోనాల మహోత్సవానికి కంఠరెడ్డి తిరుపతిరెడ్డికి ఆహ్వానం

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3(జన సంఘర్షణ)**



మెదక్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9న నల్ల పోచమ్మ తల్లి అమ్మవారికి నిర్వహించనున్న నవమ ఆషాఢ మాస బోనాల మహోత్సవానికి హాజరుకావాలని కంఠరెడ్డి తిరుపతిరెడ్డిని సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన పద్మశాలి సంఘం అధ్యక్షులు చెన్న.రామచంద్రం, కార్యవర్గ సభ్యులు మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు.బోనాల ఉత్సవాలకు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, కార్యవర్గ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కలర్ పాపడ్ తింటున్నారా? జాగ్రత్త

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)**



కృత్రిమ రంగులతో చేసిన పాపడాలను తమిళనాడు సర్కార్ ఇటీవల బ్యాన్ చేసింది.వాటి వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఈ నిర్ణయం తీసుకుంది. సింథటిక్ కలర్స్ వాడటం వల్ల పాపడాలు జీర్ణం కావని కిడ్నీ సంబంధిత సమస్యలు వస్తాయని ఫుడ్ సేఫ్టీ అధికారులు వెల్లడించారు. దీర్ఘకాలంలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఉందన్నారు. పిల్లల్లో అటెన్షన్ డి పి సి టి, హైపర్ యాక్టివిటీ డిజార్డర్ వచ్చే రిస్క్ ఉందని హెచ్చరించారు.

# కామ్రేడ్ అమరజీవి సున్నం రాజయ్య వర్ధంతి

- మచ్చా రామారావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, ఆగష్టు 03(జనసంఘర్షణ):**



చర్ల మండల కేంద్రం లో బిస్ రామయ్య భవనంలో, అమరజీవి కామ్రేడ్స్ సున్నం రాజయ్య ఆరవ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం బందెల చంటి అధ్యక్షతన జరిగింది. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో ముందుగా కామ్రేడ్ సున్నం రాజయ్య చిత్రపటానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చరామారావు, సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాల వేశారు. తదనంతరం మచ్చ రామారావు మాట్లాడుతూ..సున్నం రాజయ్య చనిపోయి ఆరు సంవత్సరాలు అయినప్పటికీ ఇంకా మన మధ్యలోనే ఉన్నట్టుగా అనిపిస్తుంది అంతటి గొప్ప మహనీయుడు. నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ఆదివాసీ ముద్దుబిడ్డ సున్నం రాజయ్య అని అన్నారు, ఈ నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందారు,ఈ ప్రాంతం ప్రజలకి ఎనలేని సేవలు అందించారు పోడు భూములకు పట్టాలు, ఇంటి స్థలాల కోసం ఆయన రాజీలేని సమరశీల పోరాటం చేశారు, ఆదివాసి ప్రజలకు హక్కు కావాలని. అటవీ హక్కులచట్టాన్ని సాధించారు. అదేవిధంగా నిరుపేదలకు కరువు పథకం కింద ఉపాధి హామీ పథకం చట్టం చేసి ఈ ప్రాంత ప్రజలకు అందించారు.ఈ ప్రాంతంలో అభివృద్ధి జరిగింది అంటే అదిసున్నం రాజయ్య చేసింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ బందెల చంటి, మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ పొడుపుగంటి సమ్మక్క, మండల కమిటీ సభ్యులు భీమగొని నవీన్ కుమార్, మండల కమిటీ సభ్యులు దొడ్డి హరినాగవర్మ, ఉడుగుల షారోను వార్డ్ మెంబర్ వరదల వరలక్ష్మి, వార్డ్ మెంబర్ కట్టం స్పందన, కొట్టే నవీన్, బోయిళ్ళ సాంబశివరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై జాప్యం వద్దు

- బాధితులకు సత్వర న్యాయం అందించాలి.
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)**



ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి,ఒక్కో అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వ్యక్తిగత, కుటుంబ,భూ వివాదాలు, ఆర్థిక మోసాలు,వేధింపులు తదితర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సమర్పించారు.ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయరాదని, ప్రతి వినతిదారునికి వారి ఫిర్యాదు పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత బలోపేతం అవుతుందని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత,జవాబుదారీతనాన్ని పాటించడం మెదక్ జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి భయం,సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని, ప్రతి ఫిర్యాదును చట్టపరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ హామీ ఇచ్చారు.

జన సంఘర్షణ
తెలుగు దినపత్రిక
మంగళవారం
04 ఆగస్టు 2026

# బలమైన భవిష్యత్తుకు తల్లిపాలే పునాది

- ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయాలి.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)
ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల ఉత్సవాల పోస్టర్స్ ను అదనపు కలెక్టర్ నగేష్ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి తల్లి తన బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపే తల్లిపాలు అందించాలని తెలిపారు. తల్లిపాలు శిశువుకు సురక్షితమైనవి, స్వచ్ఛమైనవి, పోషక విలువలు కలిగినవని, శిశువు ఆరోగ్యవంతంగా ఎదగడానికి తల్లిపాలే బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం తల్లిపాలు ఎంతో అవసరమని, కనీసం ఆరు నెలల నుంచి ఒక సంవత్సరం వరకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని సూచించారు. తల్లిపాలు అందించడం ప్రతి బిడ్డ హక్కు అని, ప్రతి తల్లి తన మాతృత్వ బాధ్యతను గుర్తించి పిల్లలకు తల్లిపాలు అందించాలని కోరారు. తల్లులు తీసుకునే పోషకాహారం ద్వారానే స్వచ్ఛమైన పాలు బిడ్డలకు అందుతాయని,దీంతో పిల్లలు ఆరోగ్యంగా,దృఢంగా ఎదుగుతారని తెలిపారు. బలమైన బాల్యానికి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తల్లులను ప్రోత్సహించి, ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని




విజ్ఞప్తి చేశారు. తల్లులందరికీ ప్రపంచ తల్లి పాల వారోత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ నగేష్,డీడబ్ల్యూ హేమ భార్గవి,డిసి.హెచ్.ఎస్ శివదయాల్,జడ్పీ సీఈఓ ఎల్లయ్య,డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు,డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, ఏ ఎం ఓ రాజు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గణేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా జీవ వైవిధ్య పరిరక్షణ అందరి బాధ్యత

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)
మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆధ్వర్యంలో విదేశీ కలుపు మొక్కల నిర్మూలన కార్యక్రమం. ఈకో ఫాన్ సొసైటీ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో విదేశీ దురాక్రమణ కలుపు మొక్కల గుర్తింపు, అవగాహన, నిర్మూలన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,అధికారులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో పెరిగిన విదేశీ దురాక్రమణ కలుపు మొక్కలను గుర్తించి తొలగించారు. ఈ సందర్భంగా ఈకో ఫాన్ సొసైటీ ప్రత్యేక గుర్తింపుగా రూపొందించిన థంబ్స్ డౌన్ సంకేతాన్ని అందరూ ప్రదర్శించారు. ఈ సంకేతం విదేశీ దురాక్రమణ కలుపు మొక్కల వ్యాప్తిని నిరసిస్తూ,వాటిని పూర్తిగా నిర్మూలించి స్థానిక జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలనే సామూహిక సంకల్పానికి ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా మెట్టు సాయి సంపత్, ముఖ్య కార్యనిర్వాహక అధికారి ,ఈకో ఫాన్ సొసైటీ మాట్లాడుతూ.. విదేశీ దురాక్రమణ కలుపు మొక్కలు వ్యవసాయ దిగుబడులను తగ్గించడం, సాగుభూములను ఆక్రమించడం, చెరువులు, కుంటలు, కాలువలు వంటి జలవనరులను దిగ్బంధించడం, అడవుల్లో స్థానిక వృక్షజాతులను అణచివేయడం,




జీవవైవిధ్యాన్ని తీవ్రంగా దెబ్బతీయడం,కార్చిచ్చుల ప్రమాదాన్ని పెంచడం, రైతులు మరియు గ్రామీణ ప్రజల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని వివరించారు. ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రజలు సమన్వయంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. తలారి విక్రమ్, రాష్ట్ర సమన్వయకర్త,ఈకో ఫాన్ సొసైటీ మాట్లాడుతూ తెలంగాణలో విస్తృతంగా వ్యాపిస్తున్న ప్రధాన విదేశీ దురాక్రమణ కలుపు మొక్కలను గుర్తించే విధానాన్ని వివరించారు. ప్రతి ప్రభుత్వ శాఖ తమ కార్యాలయ ప్రాంగణాల్లో నిరంతరం గుర్తింపు, నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రారంభ దశలోనే వాటిని తొలగించడం ద్వారా వాటి విస్తరణను సమర్థవంతంగా అరికట్టవచ్చని సూచించారు. జిల్లా



కలెక్టర్ ప్రతిమా సింగ్, ఈకో ఫాన్ సొసైటీ చేపడుతున్న ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందించారు. జీవవైవిధ్య పరిరక్షణ,పర్యావరణ సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో పాల్గొనాలని, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలను విదేశీ దురాక్రమణ కలుపు మొక్కల రహితంగా ఉంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో విదేశీ దురాక్రమణ కలుపు మొక్కల నిర్మూలనకు నిరంతరం కృషి చేయాలని,జీవవైవిధ్య పరిరక్షణ సందేశాన్ని సమాజంలోని ప్రతి వర్గానికి చేరవేయాలని పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ నగేష్, కలెక్టరేట్ లోని ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి ఆసుపత్రికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

కోటగిరి/ఆగస్టు 3 (జన సంఘర్షణ):
కోటగిరిలో నిర్మాణం చివరి దశకు చేరుకున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలంటే అవసరమైన వైద్య సిబ్బంది, ఆధునిక వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలను తక్షణమే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి వినతిపత్రం అందజేశారు. కోటగిరి ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి ప్రారంభంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు ఒకేసారి కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది నియామకంతో పాటు అత్యాధునిక వైద్య పరికరాలు, పడకలు, మందులు, ప్రయోగశాల, అత్యవసర సేవలు తదితర మౌలిక సదుపాయాలను వెంటనే మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించి, అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. కోటగిరి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ఈ ఆసుపత్రి కీలకంగా మారనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# కాళికాదేవి బోనాల మహోత్సవానికి మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ కు ఆహ్వానం

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)
ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని విశ్వ బ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి 9 వ తేదీ వరకు శ్రీ కాళికాదేవి ఆలయంలో నిర్వహించనున్న కాళికాదేవి బోనాల మహోత్సవానికి మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ను సంఘం నాయకులుమర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన దొంతి నరేష్ గౌడ్ మహోత్సవాల విజయవంతానికి తన సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఏలేశ్వర్ బ్రహ్మాచారి, కమిటీ సభ్యులు, సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ ట్రాలీ కిందపడి బాలుడి విషాద మృతి

కామారెడ్డి,/ ఆగస్టు 3/( జన సంఘర్షణ)
: కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం యాచారం గ్రామంలో సోమవారం చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికులను కలచివేసింది. ట్రాక్టర్ ట్రాలీ కిందపడి తొమ్మిదేళ్ల బాలుడు దుర్మరణం పాలయ్యాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇందల్వాయి మండలం చంద్రాయన్‌పల్లికి చెందిన సంగెం అజిత్ (9) యాచారం గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చాడు. ఇంటి బయట ఇతర చిన్నారులతో ఆడుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ట్రాలీ కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. అజిత్‌ను వెంటనే స్థానికులు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే బాలుడు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఈ ఘటనతో బాలుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగా, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలుడి అకాల మరణం ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది.



# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి
ఆగస్టు 3 (జన సంఘర్షణ)

ప్రజా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు జిల్లా నలుమూల నుంచి వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు ఫిర్యాదులను స్వీకరించారు. అందులో భూభారతి14,పెన్షన్లు 7, హౌసింగ్ 6,ఇతర 30,మొత్తం 57 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలన్నారు.



# బీజేపీ మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడుగా రెండవసారి బైండ్ల సత్యనారాయణ నియామకం.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)




భారతీయ జనతా పార్టీ (బీజేపీ)మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా రెండవసారి బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆయన ఆదివారం రోజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాపై నమ్మకం తో రెండవ సారి భాద్యతలు అప్పగించినందుకు పార్టీనీ మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళేందుకు నావంతుగా కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. తన నియామకంనకు సహకరించిన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వ లక్ష్మి నర్సయ్య,మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు,మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బైండ్ల సత్యనారాయణ పేర్కొన్నారు.

# భద్రాచలం మాజీ శాసనసభ్యులు, దివంగత శ్రీ సున్నం రాజయ్య 6వ వర్ధంతి

- ఘన నివాళి పొదెం వీరయ్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం, ఆగష్టు 03(జనసంఘర్షణ):



ప్రజా సేవనే పరమావధిగా భావించి, నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన భద్రాచలం మాజీ శాసనసభ్యులు, దివంగత శ్రీ సున్నం రాజయ్య గారి 6 వ వర్ధంతి సందర్భంగా వారికి నా ఘన నివాళులు అర్పిస్తున్నాను. నిరాడంబర జీవనం, నిజాయితీ, ప్రజల పట్ల అంకితభావం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన ఆయన సేవలు భద్రాచలం ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. పదవిని ప్రజాసేవకు ఒక సాధనంగా భావించి, స్వార్థరహిత రాజకీయాలకు ఆదర్శంగా నిలిచిన మహోన్నత నాయకుడు సున్నం రాజయ్య ఆయన ఆశయాలు, విలువలు, ప్రజల పట్ల ఉన్న ప్రేమ భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తూ, ఆ మహానేత ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

## అల్లాదుర్గం గ్రామ రోడ్ల దుస్థితిపై ప్రజావాణిలో వినతిపత్రం సమర్పణ

◆ **అల్లాదుర్గం బిజెపి మండల అధ్యక్షుడు జిన్నా భాస్కర్ రెడ్డి.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)




అల్లాదుర్గం గ్రామంలో ప్రధాన రోడ్లు పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, నేడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తరఫున సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి అల్లాదుర్గం మండల అధ్యక్షుడు జిన్నా భాస్కర్ రెడ్డితో పాటు కాల రాములు నీలి రమేష్, లక్ష్మణ్ పాల్గొని, గ్రామ ప్రజల సమస్యలను వివరించి, అల్లాదుర్గం గ్రామ రోడ్ల పునర్నిర్మాణ పనులను అత్యవసరంగా ప్రారంభించాలని అధికారులను కోరారు. ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం. ప్రజల పక్షాన మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది.

## చల్మెడ గ్రామానికి చెందిన వడ్డే లక్ష్మి ఆర్థిక సమస్యలతో బాధపడుతూ ఉరి వేసుకొని మృతి

◆ **కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆర్థిక సహాయం అందజేత.**



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామానికి చెందిన వడ్డే లక్ష్మి ఆర్థిక సమస్యలతో ఉరి వేసుకొని మరణించారు. వారి కుటుంబ పరిస్థితిని గమనించి ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్‌కి తెలియజేయగా వారి గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశం, ఉప సర్పంచ్ మహేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రమేష్, గుడి చైర్మన్ రామ్ రెడ్డి, ముత్యంరెడ్డి, జబ్బేరువు తండా సర్పంచ్ బాబు,సురేష్ ,రాజు, బాలకృష్ణ ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

◆ **రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)






రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాదు నుంచి సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ మొత్తాన్ని పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. ఎటువంటి తప్పులు దొర్లకుండా డిజిటలైజేషన్ చేపట్టాలన్నారు. ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ( హేతుబద్ధీకరణ) ప్రక్రియలపై జిల్లాల వారిగా సమీక్షించారు. ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యులు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఓటు ఉంటే, వారిని ఒకే పోలింగ్ కేంద్రం కిందకు వచ్చేలా రేషనలైజేషన్ (హేతుబద్ధీకరణ) ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. ఒక కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఒకే కుటుంబంలో ఉన్న ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష్,ఆర్డీఓ రామ కృష్ణ,తహసిల్దార్ లక్ష్మణ్ బాబు,ఎలక్షన్ సూపరిండెంట్ సింగ్ ,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

◆ **అన్ని శాఖల సమన్వయంతో వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం.**
◆ **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా,పండుగ వాతావరణంలోనిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సంపూర్ణ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,ఆగస్టు 15న పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. వేదిక, అతిథుల సీటింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం,వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, తదితర అంశాల్లో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా సమగ్ర జిల్లా ప్రగతి నివేదికను సిద్ధం చేయాలని జిల్లా ప్రణాళికాధికారి కి కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రజాప్రతినిధులు, విశిష్ట అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావనను పెంపొందించేలా విద్యార్థులతో దేశభక్తిని చాటే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల వివరాలతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా




నిర్వర్తిస్తూ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్,జెడ్పి సీఈఓ ఎల్లయ్య, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఓవర్ లోడ్ సమస్యకు పరిష్కారం

కామారెడ్డి జిల్లా : ఆగస్టు 3 (జన సంఘర్షణ) ప్రతినిధి



సదాశివ నగర్ మండల్ మోడెగాం గ్రామంలో తరచు విద్యుత్ సమస్య తలెత్తడంతో గ్రామ సర్పంచ్ ఏఈ గంగాధర్ దృష్టికి తీసుకువెళ్లగా 13 కెవి ఓవర్ లోడ్ కావడంతో తరచూ సమస్య తలెత్తుతుందని సమస్యకు పరిష్కారం దిశగా నూతన 25 కెవి అమర్చినట్టు ఏఈ గంగాధర్ తెలిపారు సమస్య పరిష్కరించిన విద్యుత్ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఎం అహ్మద్ ఏ ఎల్ ఎం ఇలియాస్ గ్రామ సర్పంచ్ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెదక్‌లో జాబ్‌మేళా

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)



మెదక్ పట్టణములోని ప్రవేటు ఐటిఐ లో మంగళవారం జాబ్ మేళా నిర్వహించరు. ఈ జాబ్ మేళాకు 72 ఖాళీలకు 115 దరఖాస్తులు 45మంది ఎంపిక అయ్యారని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి రామరాజు తెలిపారు. జాబ్‌మేళాకు విశేష స్పందన లభించినట్లు జిల్లా ఎప్లాయిమెంట్ అధికారి రామరాజు తెలిపారు. హరేకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 72 పోస్టులకు జాబ్ మేళా నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో మొత్తం 115 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా అభ్యర్థుల అర్హతను బట్టి 45మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధికారులు శివ ప్రసాద్, సుధీర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక మాఫియాపై అధికారుల ఉక్కుపాదం

◆ **ఆకస్మిక తనిఖీల్లో పలు ఇసుక డంపులు సీజ్....**
◆ **ఇసుక మాఫియాకు అధికారుల గట్టి హెచ్చరిక**
◆ **అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు....**

సాలూర/, ఆగస్టు 3:/

సాలూర మండలంలోని మంజీరా పరివాహక ప్రాంతంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులపై జిల్లా స్పెషల్ పోలీసులు, రెవెన్యూ అధికారులు సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మందర్నా గ్రామ పరిసరాల్లో గుర్తించిన పలు అక్రమ ఇసుక డంపులను అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. తనిఖీల సందర్భంగా మండల తహసీల్దార్ నవాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఇసుక మాఫియా ఎంతటి ప్రభావశీలులైనా ఉపేక్షించబోమని, అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంజీరా నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలు లేదా రవాణాపై సమాచారం తెలిసిన వెంటనే రెవెన్యూ లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతో ఇసుక మాఫియాను పూర్తిగా అరికట్టి ప్రభుత్వ సహజ వనరులను పరిరక్షించేందుకు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. "అక్రమ ఇసుక వ్యాపారులకు ఇక ఉపశమనం లేదు... చట్టాన్ని ఉల్లంఘించే వారిపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటాం. ప్రజలు కూడా సమాచారం అందించి ఇసుక మాఫియాను



అరికట్టడంలో భాగస్వాములు కావాలి" అని అధికారులు స్పష్టం చేశారు.

## సంక్షేమ పథకాల సమర్థ అమలే ప్రభుత్వ లక్ష్యం

◆ **మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్**
◆ **ప్రజా సంక్షేమం, రైతు అభివృద్ధిపై విస్తృత చర్చ....**

హైదరాబాద్, ఆగస్టు 3 (జన సంఘర్షణ):






తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రైతుల సంక్షేమం, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా అభిప్రాయాలు పంచుకున్నారు. ఆగ్రోస్ ఇండస్ట్రీస్ తరఫున ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని, రైతుల సంక్షేమానికి అవసరమైన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు కాసుల బాలరాజ్ తెలిపారు. మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి చేరుతాయని సూచించినట్లు వెల్లడించారు. ఈ భేటీలో గోపాల్ రెడ్డి, ప్రదీప్ పటేల్, భవాని ప్రసాద్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. "ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం... రైతు అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి బాట" అనే సందేశాన్ని ప్రతిబింబించిన ఈ భేటీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుకు మరింత ఊతమివ్వనుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం | తెలుగు దినపత్రిక

# ఫలహారం బండితో మెదక్‌లో భక్తి వెల్లువ

- అమ్మవారి సేవలో అడుగులేసిన భక్తజనం.
- ప్రత్యేక పూజల నిర్వహించి ఫలహారం బండి ఊరేగింపును ప్రారంభించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి.
- మెదక్‌లో తొలిసారిగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహణ.





ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)
ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా మెదక్ పట్టణంలో శ్రీ నల్లపోచమ్మ తల్లికి నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు భక్తి పారవశ్యాన్ని నింపింది. ముదిరాజ్ సంఘం, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన ఈ కార్యక్రమం వేలాది మంది భక్తుల పాల్గొనడంతో పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఈసందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి బోరంచమ్మ ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మెదక్ చరిత్రలోనే ముదిరాజ్ సంఘం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మొట్ట మొదటిగా నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపును కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి ప్రారంభించారు. పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, డీజే సంగీతం, యువత కోలాహలం, "జై మాత నల్లపోచమ్మ" నినాదాలతో మెదక్ పట్టణం మార్మోగింది. యువతతో కలిసి నృత్యం చేస్తూ భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెదక్‌లో తొలిసారిగా నల్లపోచమ్మ తల్లికి ఫలహారం బండి నిర్వహించడం ఆనందదాయకమన్నారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ముదిరాజ్ సంఘం, ఉత్సవ కమిటీ సభ్యులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మామిళ్ళ ఆంజనేయులు, జుబేర్ అహ్మద్,దీపక్ కుమార్, ముదిరాజ్ సంఘం నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపదలో అండగా తోటి మిత్రులు..

- రూ.63 వేల ఆర్థిక సాయం అందించి ఆదర్శం




బీర్కూర్,/ ఆగస్టు 3/ (జన సంఘర్షణ):
ఆపదలో ఉన్నప్పుడు చేయూతనిచ్చే వారే నిజమైన మిత్రులు అని మరోసారి నిరూపించారు బీర్కూర్‌కు చెందిన 1989-90 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు. తమ చిన్ననాటి సహచరుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు అందరూ ఏకమై రూ.63 వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. 1989-90 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన అబ్దుల్ ఖదీర్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన కుటుంబం కష్టాల్లో ఉందని తెలుసుకున్న తోటి మిత్రులు తమ వంతుగా విరాళాలు సేకరించి మొత్తం రూ.63 వేలను పోగు చేశారు. సోమవారం మృతి చెందిన మిత్రుని భార్య, కుమారులకు ఆ మొత్తాన్ని అందజేసి, భవిష్యత్తులో కూడా ఏ అవసరం వచ్చినా తమకు తెలియజేయాలని, ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. స్నేహం అనేది కేవలం కలిసిమెలిసి ఉండటమే కాకుండా, ఆపదలో చేయూతనివ్వడమే నిజమైన స్నేహమని ఈ ఘటన మరోసారి చాటి చెప్పింది. తోటి మిత్రులు చూపిన ఈ సేవాభావం స్థానికులకు ఆదర్శంగా నిలిచి, సమాజంలో మానవీయ విలువలను మరింత బలపరిచింది. ఈ కార్యక్రమంలో కొట్టూరి సంతోష్, సత్యకిరణ్, ప్రభుదాస్, రమేష్ సింగ్, జానకిరామ్, శేషాద్రి యాదవ్, సంబు రాజు, రషీద్, పెండ్యాల కాశినాథ్, హన్మాండ్లు, వెంకటి, ముస్లిం పెద్దలు, వార్డు సభ్యుడు ఖాజా, సదర్ సాబ్ మొహమ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలహారం బండితో మెదక్‌లో భక్తి వెల్లువ

- అమ్మవారి సేవలో అడుగులేసిన భక్తజనం.
- ప్రత్యేక పూజల నిర్వహించి ఫలహారం బండి ఊరేగింపును ప్రారంభించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి.
- మెదక్‌లో తొలిసారిగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహణ.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)
ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా మెదక్ పట్టణంలో శ్రీ నల్లపోచమ్మ తల్లికి నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు భక్తి పారవశ్యాన్ని నింపింది. ముదిరాజ్ సంఘం, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన ఈ కార్యక్రమం వేలాది మంది భక్తుల పాల్గొనడంతో పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఈసందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి బోరంచమ్మ ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మెదక్ చరిత్రలోనే ముదిరాజ్ సంఘం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మొట్ట మొదటిగా నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపును కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి ప్రారంభించారు. పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, డీజే సంగీతం, యువత కోలాహలం, "జై మాత నల్లపోచమ్మ" నినాదాలతో మెదక్ పట్టణం మార్మోగింది. యువతతో కలిసి నృత్యం చేస్తూ భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్‌లో తొలిసారిగా నల్లపోచమ్మ తల్లికి ఫలహారం బండి నిర్వహించడం ఆనందదాయకమన్నారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.మన సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ముదిరాజ్ సంఘం, ఉత్సవ కమిటీ సభ్యులు కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మామిళ్ళ ఆంజనేయులు,జుబేర్ అహ్మద్,దీపక్ కుమార్, ముదిరాజ్ సంఘం నాయకులు,ఉత్సవ కమిటీ సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు,మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాయంపై తొలి స్పందన చేసిన రష్మిక..

- అభిమానులకు ధైర్యం చెప్పిన స్టార్ హీరోయిన్



హైదరాబాద్/ఆగస్టు 3/(జన సంఘర్షణ)
సినీ నటి రష్మిక మందన్న తనకు ఇటీవల తగిలిన గాయంపై తొలిసారిగా స్పందించారు. 'మైసా' సినిమా డ్యాన్స్ షూటింగ్ సందర్భంగా తన కుడి నడుము (రైట్ హిప్) భాగంలో టెండన్ డిటాచ్మెంట్ జరిగినట్లు ఆమె వెల్లడించారు. ఇలాంటి గాయం తనకు ఇది మూడోసారి అని పేర్కొన్న రష్మిక, ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నానని అభిమానులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సోషల్ మీడియాలో భావోద్వేగంగా స్పందిస్తూ.. "మన శరీరాన్ని ఒక యంత్రంలా కాకుండా, మనిషి శరీరంగా చూసుకోవడం నేర్చుకోవాలి. ఈ బలవంతపు సెలవు సమయంలో పజిల్స్ పూర్తి చేస్తూ, బరువు పెరగకుండా జాగ్రత్త పడుతున్నాను. త్వరలోనే మరింత ఆరోగ్యంగా మీ ముందుకు వస్తాను" అని పేర్కొన్నారు. రష్మిక త్వరగా కోలుకోవాలని అభిమానులు, సినీ ప్రముఖులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆమె ధైర్యంగా ఇచ్చిన ఈ సందేశం ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. రష్మిక ఆమె పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ విద్యార్థులకు ఆప్యాయ పలకరింపు

- స్పోర్ట్స్ డ్రెస్ విద్యార్థులకు బహుకరణ.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా నిజాంపేట మండలం నందిగామ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ సందర్శించి విద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు తదనంతరం విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ బహుకరించారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి ఎదగాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు పాఠశాల యజమాన్యం శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ రాజగోపాల్, రూతికేష్, శ్రీను, జడ్చెరువు తండా సర్పంచ్ బాబు, సురేష్, రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫైర్‌కు అడ్డుగా ఉన్న భర్త, అత్తను హత్య చేసేందుకు కూరలో గడ్డి మందు..

- మహిళ అరెస్ట్



నిజామాబాద్/, ఆగస్టు 3:(జన సంఘర్షణ)
వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్త, అత్తను హత్య చేయాలనే ఉద్దేశంతో కూరలో గడ్డి మందు కలిపిన మహిళను మోపాల్ పోలీసులు అరెస్ట్ చేశారు.
మోపాల్ ఎస్ఐ సుష్మిత తెలిపిన వివరాల ప్రకారం.. ముదక్పల్లి గ్రామానికి చెందిన పొట్టోళ్ల సోని ఈ నెల 1న తన భర్త భూమన్న, అత్త భూదేవ్వలను చంపాలనే ఉద్దేశంతో మీల్ మేకర్ కూరలో గడ్డి మందు కలిపింది. ఆ కూర తిన్న అత్త భూదేవ్వ తీవ్ర అస్వస్థతకు గురికాగా, భర్త భూమన్నకు కూర నుంచి అనుమానాస్పద వాసన రావడంతో తినకుండా ఆపివేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితురాలిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సుష్మిత వెల్లడించారు. కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాల నేపథ్యంలో ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# మెదక్ జిల్లాలో బీజేపీ ఓబీసీ మోర్చా నూతన కమిటీ ఏర్పాటు.

- మెదక్ లో కాషాయ జెండా ఎగురవేయడమే మన లక్ష్యంమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అన్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జన సంఘర్షణ)




మంగళవారం మెదక్ పట్టణ ములోనీ బీజేపీ జిల్లా కార్యాలయంలో ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు వడ్ల జనార్ధన్ అధ్యక్షతన ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా పూర్తి కమిటీని అధికారికంగా ప్రకటించడరు. జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇట్టి కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, ఈర్ల రంజిత్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం కాశీనాథ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు చిన్న రమేష్ గౌడ్, మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, మెదక్ జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు, సాదుల అశోక్, మెదక్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, నల్లాల విజయ్,ఎంఎల్ ఎన్ రెడ్డి, మెదక్ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, పాపన్నపేట మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి, కొల్చారం మండల అధ్యక్షుడు హరీష్ గౌడ్, మెదక్ జిల్లా వాణిజ్య విభాగం కన్వీనర్ బిక్షపతి, నాగేష్ గౌడ్ మెదక్ జిల్లా సీనియర్ నాయకులు లోకేష్ అల్లం మధు, అంకం శ్రీను, సర్పంచులు యాదగిరి, రమేష్, చంద్రయ్య, మరియు బీజేపీ జిల్లా పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీజేపీ మాత్రమే ఓబీసీలకు పెద్దపీట వేస్తోంది: జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఈ సందర్భంగా మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వాలుదాసు రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ ఓబీసీలకు ఎప్పుడూ పెద్దపీట వేస్తోందని, ఓబీసీల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి కృషి చేస్తోందని అన్నారు. సమాజంలో ఓబీసీలకు సముచిత గౌరవం ఇస్తున్న కేవలం ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. నూతనంగా ఓబీసీ మోర్చా కార్యవర్గానికి ఎన్నికైన సభ్యులందరికీ ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మెదక్ జిల్లా గడ్డపై కాషాయ జెండా ఎగురవేయడమే మనందరి ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికులా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఎక్కడ..?

◆ **సీసీ కెమెరాలు, జీపీఎస్ అమలులో నిర్లక్ష్యంపై ప్రశ్నలు**

కామారెడ్డి బ్యూరో:/ఆగస్టు 3/(జన సంఘర్షణ)

నదుల్లో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు కావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, ఇసుక రవాణా చేసే వాహనాలకు జీపీఎస్ తప్పనిసరి చేయడం, ఒకే వే బిల్లుపై ఒకే వాహనం మాత్రమే ప్రయాణించేలా వ్యవస్థను రూపొందించడం వంటి చర్యలను అమలు చేయాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు సూచనలు చేసింది. అయితే ఈ అంశంపై స్పందించిన ఓ రెవెన్యూ అధికారి, "సీసీ కెమెరాల ఏర్పాటు, జీపీఎస్ అమలు వంటి అంశాలు జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించే విషయాలు. రెవెన్యూ శాఖ నేరుగా వాటిని ఏర్పాటు చేసే బాధ్యతలో లేదు" అని వ్యాఖ్యానించినట్లు సమాచారం.

ఇదిలా ఉండగా, ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు జారీ రెండు నెలలు గడిచినా మంజీరా, గోదావరి నదుల పరిసరాల్లోని పలు ఇసుక రీచ్‌ల వద్ద ఇప్పటికీ సీసీ





కెమెరాలు, జీపీఎస్ వంటి నిఘా వ్యవస్థలు అందుబాటులోకి రాలేదని స్థానికులు పేర్కొంటున్నారు. కొంతమంది స్థానికులు, సామాజిక వర్గాల ప్రతినిధులు మాత్రం ఒకే వే బిల్లును దుర్వినియోగం చేస్తూ ఒక అనుమతితో పలువాహనాల్లో ఇసుక రవాణా జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించాల్సి ఉంది. ప్రస్తుతం ఇసుక రవాణా ఆన్‌లైన్ విధానంలో కొనసాగుతున్నప్పటికీ, ప్రభుత్వ సూచించిన అదనపు భద్రతా చర్యలు పూర్తిగా అమలు కాకపోవడంతో అక్రమ రవాణాకు అవకాశం కలుగుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రజల విజ్ఞప్తి:....**

ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను జిల్లా యంత్రాంగం కచ్చితంగా అమలు చేసి, ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు, జీపీఎస్ వ్యవస్థలు ఏర్పాటు చేయడంతో పాటు అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయం పరిరక్షించబడటంతో పాటు ఇసుక మాఫియాపై సమర్థవంతమైన నియంత్రణ సాధ్యమవుతుందని అభిప్రాయపడుతున్నారు.

# సైబర్ నేరాలకు పాల్పడితే చట్టం నుంచి తప్పించుకోవడం అసాధ్యం

◆ **పోలీసుల హెచ్చరిక**

ఖమ్మం, ఆగస్టు 3 (జన సంఘర్షణ):

ఖమ్మం జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడిని సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లో నమోదైన అంతర్జాతీయ సైబర్ నేరాల కేసు దర్యాప్తులో భాగంగా అతన్ని విచారణ కోసం అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. సదరు వ్యక్తి గతంలో కల్లూరు సబ్ డివిజన్ పరిధిలో నమోదైన సైబర్ దోపిడీ కేసుల్లోనూ నిందితుడిగా ఉన్నట్లు సమాచారం. కేసులు నమోదైన అనంతరం విదేశాలకు వెళ్లినట్లు ప్రచారం జరిగినప్పటికీ, తాజాగా పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారనే వార్త జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. రాజకీయంగా బీఆర్‌ఎస్‌కు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడిగా గుర్తింపు పొందిన ఈ వ్యక్తి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో రాజకీయ శిబిరంలో చేరేందుకు ప్రయత్నించినట్లు కూడా ప్రచారం ఉంది. అయితే ఈ అంశాలపై పోలీసులు ఇప్పటివరకు అధికారిక ప్రకటన చేయలేదు. ప్రస్తుతం అతన్ని విచారణ అనంతరం అరెస్టు చేస్తారా? లేక ప్రశ్నించి విడుదల చేస్తారా? అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. అధికారిక సమాచారం వెలువడిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

**పోలీసుల హెచ్చరిక:....**

సైబర్ మోసాలు, ఆన్‌లైన్ దోపిడీలు, నకిలీ పెట్టుబడి పథకాలు, ఓటీపీలు లేదా బ్యాంకు వివరాలు అడిగే మోసగాళ్లను నమ్మవద్దు. అనుమానాస్పద కాల్స్, లింకులు, సందేశాలపై అప్రమత్తంగా ఉండండి. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు



ప్రతీకాత్మక చిత్రం

తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

గమనిక: ఈ కథనంలోని అరెస్టు/అదుపు వివరాలపై పోలీసులు అధికారికంగా ధృవీకరించే వరకు దీనిని ప్రాథమిక సమాచారంగా మాత్రమే పరిగణించాలి.

# "తల్లిపాలు.. బిడ్డకు అమృతం - తల్లి ప్రేమకు చిరస్మరణీయ ప్రతీక"

హంగర్గ, / ఆగస్టు 3:/(జన సంఘర్షణ)

పసిబిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలే తొలి వరం, జీవితానికి బంగారు బాట అని చాటి చెబుతూ హంగర్గ గుట్ట అంగన్వాడీ కేంద్రం (కోడ్--318)లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామమంతా ఆరోగ్య సందేశాలతో మారుమోగగా, తల్లులు, గర్భిణీలు, బాలింతలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నీరడి ఉదయభాస్కర్, గ్రామ కార్యదర్శి గంగారాం ముఖ్య అతిథులుగా హాజరై తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీరడి ఉదయభాస్కర్, అంగన్వాడీ టీచర్ ఎన్. శారద మాట్లాడుతూ, పుట్టిన ప్రతి శిశువుకు మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం అని పేర్కొన్నారు. తల్లిపాల ద్వారా చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరిగి, శారీరక, మానసిక ఎదుగుదల మరింత మెరుగ్గా ఉంటుందని వివరించారు. ప్రతి తల్లి తన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని, తల్లులు కూడా సమతుల్య పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి--బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఆశా వర్కర్ సమత మాట్లాడుతూ, చిన్నారులకు సమయానికి టీకాలు వేయించడం అత్యంత అవసరమని, ఆరోగ్యవంతమైన బాల్యం కోసం ప్రతి తల్లిదండ్రులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి, వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఆశీర్వదించారు. చిన్నారుల చిరునవ్వులు, తల్లుల ఆనందం, గ్రామ పెద్దల ఆశీస్సులతో కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో కొనసాగింది.

"ఆరోగ్యవంతమైన బిడ్డ -.. ఆనందకరమైన కుటుంబం - అభివృద్ధి చెందిన సమాజం....' అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేరవేసిన ఈ కార్యక్రమం గ్రామంలో ఆదర్శంగా నిలిచింది. తల్లిపాల ప్రాధాన్యతను గుర్తు చేస్తూ, ప్రతి తల్లి



తన బిడ్డకు ప్రేమతో పాటు ఆరోగ్యాన్ని కూడా అందించాలనే సామాజిక సందేశాన్ని ఈ వేడుక బలంగా చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో హంగర్గ సర్పంచ్ నీరడి ఉదయభాస్కర్, ఆయన పేర్కొన్నారు.

# నిజామాబాద్‌లో చక్కెర ఫ్యాక్టరీ పునఃప్రారంభానికి రైతుల హెచ్చరిక

◆ **హామీ నెరవేర్చకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమం తప్పదని స్పష్టం...**


నిజామాబాద్ జిల్లా/, ఆగస్టు 3/ (జన సంఘర్షణ)

ఎడపల్లి మండలంలోని మూతపడిన ఎన్‌సీఎస్‌ఎఫ్ సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని వెంటనే పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9వ తేదీన ఫ్యాక్టరీ ఆవరణలో భారీ చెరుకు రైతుల సమావేశం నిర్వహించనున్నట్లు చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య తెలిపారు. సోమవారం జానకంపేట, తాణాకలాన్, కుర్నాపల్లి గ్రామాల్లో నిర్వహించిన రైతు సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో స్థానిక పరిశ్రమలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గత 16 సంవత్సరాలుగా మూతపడిన చక్కెర ఫ్యాక్టరీని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే తెరిపించాలని రైతులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని చెబుతున్న నేపథ్యంలో, చెరుకు కూడా ఆరుతడి పంటే కావడంతో ఫ్యాక్టరీని పునఃప్రారంభించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రైతు నాయకులు పేర్కొన్నారు. ఫ్యాక్టరీ పరిధిలోని 4 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో 117 గ్రామాల రైతులకు చెరుకు సాగులో అనుభవం ఉందని, ఇప్పటికే సుమారు 70 గ్రామాల రైతులు మళ్లీ చెరుకు సాగుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. దేశవ్యాప్తంగా బెల్లానికి మంచి డిమాండ్ ఉండడంతో పాటు బెల్లంపై జీఎస్టీ కూడా లేకపోవడం వల్ల ఈ ఫ్యాక్టరీని బెల్లం ఉత్పత్తి కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నిర్వహించాలని వారు కోరారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తొలి దశలో రూ.100 కోట్లు విడుదల చేసి రైతులకు స్పష్టమైన భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 9న జరిగే మహాసభలో సుమారు 6 వేల మంది చెరుకు రైతులు, మరో 5 నుంచి 6 వేల మంది వ్యవసాయ కూలీలు, కార్మికుల ప్రయోజనాలకు సంబంధించిన కీలక తీర్మానాలు ఆమోదించనున్నట్లు ఆకుల పాపయ్య తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశాల్లో కుర్నాపల్లి సర్పంచ్ పరిగె సాయిలు, ఫ్యాక్టరీ మాజీ డైరెక్టర్ రాజారెడ్డి, కమలాకర్ రెడ్డి, వేల్పూర్ భూమయ్య, శ్రీనివాస్ రెడ్డి, కొట్టే గంగాధర్, సూర కిరణ్ కుమార్, టెక్మల్ లక్ష్మణ్, రాధాకిషన్ గౌడ్, పరిగె సుమన్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.




# ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

న్యూఢిల్లీ,/ ఆగస్టు 3/



జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సోమవారం న్యూఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమార్తె వివాహ మహోత్సవానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఖర్గేకి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించిన ఖర్గే గారు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసినట్లు సమాచారం. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో జరగగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దీనిని హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ఈ సందర్భంగా తోట లక్ష్మీకాంతరావు కుటుంబానికి వివాహ వేడుక విజయవంతంగా జరగాలని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన కరీంనగర్-సిరిసిల్ల-వేములవాడ-కామారెడ్డి-ఎల్లారెడ్డి-పిట్లం రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించి

ఎల్లారెడ్డి/ఆగస్టు 3/(జన సంఘర్షణ)



అభివృద్ధి పనులకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను న్యూఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.. సుమారు 165 కిలోమీటర్ల పొడవున్న ఈ రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా అభివృద్ధి చేస్తే కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. వాణిజ్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలతో పాటు పర్యాటక అభివృద్ధికి కూడా ఈ రహదారి కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా, ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు వచ్చే లక్షలాది మంది భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఈ రహదారి ఎంతో దోహదపడుతుందని వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ ప్రతిపాదనను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ జాతీయ రహదారి ప్రతిపాదన అమలైతే తెలంగాణ ఉత్తర ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా, ఆర్థికాభివృద్ధి, పెట్టుబడుల పెరుగుదల, ఉపాధి అవకాశాల విస్తరణతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఊపిరి లభిస్తుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్మూర్ వద్ద భారీగా గంజాయి స్వాధీనం..

◆ **ముగ్గురు అరెస్ట్**

నిజామాబాద్ ప్రతినిధి / ఆగస్టు 3:(జన సంఘర్షణ)



మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామం కూరగాయల మార్కెట్ సమీపంలో సోమవారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో భారీగా గంజాయి స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం 12 గంటల సమయంలో నిజామాబాద్ వైపు నుంచి ఒకే పల్సర్ మోటార్‌సైకిల్‌పై వస్తున్న ముగ్గురు వ్యక్తులను తనిఖీ కోసం ఆపేందుకు ప్రయత్నించగా, వారు బైక్‌ను అక్కడే వదిలి పారిపోవడానికి యత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వెంటాడి వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పంచుల సమక్షంలో బైక్‌ను తనిఖీ చేయగా, అందులో చిన్న ప్యాకెట్లలో అమర్చిన 20 గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. స్వాధీనం చేసుకున్న గంజాయితో పాటు బైక్‌ను కూడా పోలీసులు సీజ్ చేశారు. అరెస్ట్ అయిన నిందితులు ఆర్మూర్ మండలం గోవింద్‌పేటకు చెందిన రాపిడో డ్రైవర్ ఆకుల అజయ్ (26), బ్రాహ్మణపల్లికి చెందిన రెస్టారెంట్ ఉద్యోగి అభిలాష్ (18), మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన లిమహమ్మద్ ముజాహిద్ అలియాస్ ముజీబ్ (20)లిగా గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ మాట్లాడుతూ, గంజాయి విక్రయం, రవాణా లేదా వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి - చట్టాన్ని గౌరవించండి. గంజాయి వంటి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోలీసుల హెచ్చరికలు సమాజానికి ఆదర్శంగా నిలవాలి.

## వర్షాకాల వ్యాధులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు

- దోమల నివారణకు స్మోక్ ఫాగింగ్
- గడ్డి మందు పిచికారి

కామారెడ్డి జిల్లా : ఆగస్టు 3 (జన సంఘర్షణ) ప్రతినిధి






సదాశివ నగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో వర్షాకాలం దృశ్య గ్రామస్తులు రోగాల బారిన పడకుండా ముందస్తుగా గ్రామంలో పిచ్చి మొక్కల తొలగింపు గడ్డి మందు కొట్టుట వాటర్ నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయుట ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే నిర్వహించుట గ్రామంలో మెడికల్ క్యాంప్‌ల నిర్వహణ దోమల నివారణకు స్మోక్ ఫాగింగ్ చేయుట చర్యలు చేపడుతున్నామని గ్రామ సర్పంచ్ టేక్రియాల లావణ్య రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడ్ల గంగారం పాలకవర్గ సభ్యులు కార్యదర్శి ప్రకాష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలి

- సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మండ్లు

పోతంగల్, /ఆగస్టు 3/(జన సంరక్షణ)




సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా.....

పోతంగల్ గ్రామ సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మండ్లు గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "జగజ్జనని అమ్మవారి అనంత ఆశీస్సులతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, గ్రామంలో శాంతి, సామరస్యం, ఐకమత్యం నెలకొని ప్రతి ఇంట ఆనందాల వెలుగులు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. బోనాల పండుగ భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యతకు ప్రతీక అని పేర్కొంటూ, గ్రామ ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలతో, సోదరభావంతో పండుగను ఘనంగా నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి ఇంటిపై నిలిచి, పోతంగల్ గ్రామం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ మరోసారి గ్రామ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిజామాబాద్ జిల్లా చెస్ ఛాంపియన్‌గా గౌరంగ అశోక్..

- రాష్ట్ర స్థాయికి అర్హత!

బోధన్,/ ఆగస్టు 3/ (జన సంఘర్షణ):







బోధన్‌కు చెందిన సాయి సామల చెస్ అకాడమీ మరోసారి జిల్లాలో తన ప్రతిభను చాటుకుంది. అకాడమీ విద్యార్థి గౌరంగ అశోక్ ఇటీవల నిర్వహించిన నిజామాబాద్ జిల్లా అండర్-13 బాలుర చెస్ ఛాంపియన్‌షిప్-2026లో అద్భుతమైన ఆటతీరును కనబర్చి జిల్లా ఛాంపియన్‌గా నిలిచి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాడు. ఈ విజయంతో గౌరంగ అశోక్ తెలంగాణ రాష్ట్ర అండర్-13 చెస్ ఛాంపియన్‌షిప్--2026లో పాల్గొనే అర్హత సాధించాడు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఆగస్టు 6 నుంచి 8 వరకు హైదరాబాద్‌లో జరగనున్నాయి. ఈ సందర్భంగా అకాడమీ వ్యవస్థాపకులు, ప్రధాన కోచ్ సాయిబాబా సామల మాట్లాడుతూ,.."గౌరంగ అశోక్ విజయం అతని క్రమశిక్షణ, నిరంతర సాధన, ఏకాగ్రతకు నిదర్శనం. మా అకాడమీలో ప్రతి విద్యార్థికి టోర్నమెంట్ ఆధారిత ప్రణాళికాబద్ధమైన శిక్షణ అందిస్తున్నాం. రాష్ట్ర స్థాయిలోనూ అతడు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి అర్హత సాధించాలని ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపారు. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలకమని పేర్కొంటూ, గౌరంగ అశోక్ తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సాయి సామల చెస్ అకాడమీ ప్రారంభస్థాయి నుంచి టోర్నమెంట్ స్థాయి వరకు నాణ్యమైన శిక్షణ అందిస్తూ, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభావంతులైన చెస్ క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. జిల్లా చెస్ ఛాంపియన్‌గా నిలిచిన గౌరంగ అశోక్‌కు హృదయపూర్వక అభినందనలు... రాష్ట్ర స్థాయిలోనూ విజయపతాక ఎగురవేసి నిజామాబాద్ జిల్లాకు మరింత కీర్తి తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు.

# డెడ్‌బాడీ లేకుండానే పోస్టుమార్టం రిపోర్టా..?

- ప్రభుత్వ వైద్యాధికారిపై తీవ్ర ఆరోపణలు
- సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని బాధితుల డిమాండ్

కామారెడ్డి/ఆగస్టు 3/(జన సంఘర్షణ)



"వైద్యో నారాయణో హరి" అంటూ వైద్యులను దేవునితో సమానంగా గౌరవించే సమాజంలో, కొందరు వైద్యాధికారులపై వస్తున్న ఆరోపణలు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి. కామారెడ్డి జిల్లాలో విధులు నిర్వహించిన ఓ ప్రభుత్వ వైద్యాధికారిపై పోస్టుమార్టం నివేదికల విషయంలో అవకతవకలు జరిగాయంటూ పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం, కామారెడ్డి జిల్లాలోని ఓ మండల కేంద్రంలో యువకుడు మృతి చెందగా, కుటుంబ సభ్యులు సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం పోలీసుల దర్యాప్తులో ఆ మరణం హత్యగా అనుమానాలు వ్యక్తమయ్యాయని చెబుతున్నారు. అయితే అప్పటికే మృతదేహం దహనం చేసినప్పటికీ, కొన్ని రోజుల తర్వాత సంబంధిత వైద్యాధికారి పోస్టుమార్టం నివేదిక ఇచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మృతదేహం లేకుండా పోస్టుమార్టం నివేదిక ఎలా ఇచ్చారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అలాగే, మూడేళ్ల క్రితం మద్నూర్ ప్రాంతానికి చెందిన అక్కాచెల్లెళ్లలో ఒకరైన మానసిక వికలాంగురాలు లక్ష్మి, ఆమె సోదరుడు సాయినాథ్ మృతదేహాలు కామారెడ్డి జిల్లాలోని ఓ ప్రాంతంలో లభించిన ఘటనను కూడా బాధితులు ప్రస్తావిస్తున్నారు. ఈ ఘటనలో అత్యాచారం, హత్య జరిగాయని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ, పోస్టుమార్టం నివేదికలో వడదెబ్బ కారణంగా మరణించినట్లు పేర్కొన్నారని ఆరోపిస్తున్నారు. ఈ నివేదికపై అప్పట్లోనే అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయని చెబుతున్నారు. ఈ వైద్యాధికారి ప్రస్తుతం బదిలీపై నిజామాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఆయనపై వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు నిష్పాక్షికంగా, సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని బాధితులు, ప్రజలు కోరుతున్నారు.

**అధికారులకు విజ్ఞప్తి.....**

వైద్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని కాపాడాలంటే, పోస్టుమార్టం నివేదికల వంటి అత్యంత కీలక అంశాల్లో పారదర్శకత ఉండాల్సిన అవసరం ఉంది. సంబంధిత ఆరోపణలపై ప్రభుత్వం, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. గమనిక:....పై కథనంలో పేర్కొన్న అంశాలు సంబంధిత వ్యక్తులు చేసిన ఆరోపణల ఆధారంగా రూపొందించబడ్డాయి. ఈ ఆరోపణలు అధికారిక విచారణ ద్వారా నిర్ధారణ కావాల్సి ఉంది.

# మెట్టు తండా భూములు, ఇళ్లను క్రమబద్ధీకరించాలి

- జిల్లా కలెక్టర్‌కు మెట్టు తండా గ్రామస్తుల వినతి....
- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం.....


కామారెడ్డి/ఆగస్టు 3/( జన సంఘర్షణ)



మెట్టు తండా:.....లిభూములు, ఇళ్ల క్రమబద్ధీకరణ కోసం ఎన్నిసార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని మెట్టు తండా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతూ మరోసారి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో నివసిస్తున్న అనేక కుటుంబాలు సంవత్సరాలుగా భూములు, ఇళ్లకు సంబంధించిన హక్కు పత్రాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. గ్రామస్తులు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి భూములు, ఇళ్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. "ప్రజల సమస్యలను పరిష్కరించడం అధికారుల బాధ్యత. వినతులు స్వీకరించడం మాత్రమే కాకుండా వాటిపై తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుంది. ఈ ఘటన ప్రజల హక్కుల కోసం ఐక్యంగా నిలబడాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ, అధికారులు ప్రజల పట్ల మరింత బాధ్యతతో వ్యవహరించాలనే హెచ్చరికగా నిలుస్తోంది."ప్రజలు మండిపడ్డారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో విషాదం.. స్నానానికి వెళ్లి ఇద్దరు విద్యార్థుల మృతి

జగిత్యాల, /ఆగస్టు 3 /(జన సంఘర్షణ)



జగిత్యాల జిల్లా మల్యాల ప్రాంతంలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. మల్యాల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతిచెందారు.చెరువు ఒడ్డున విద్యార్థుల దుస్తులు కనిపించడంతో అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, స్థానికుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా విద్యార్థుల మృతదేహాలు చెరువులో లభించాయి. మృతులను సుశాంత్ (10), లివనం విష్ణు (11)లిగా గుర్తించారు. ఈ విషాద ఘటనతో వారి కుటుంబాల్లో తీవ్ర శోకం నెలకొనగా, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు..**

అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, కాలువలు, జలాశయాల వద్ద పిల్లలను ఒంటరిగా వెళ్లనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## పోతంగల్ గ్రామ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు

పోతంగల్,/ ఆగస్టు 3:/




తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా పోతంగల్ గ్రామ ప్రజలందరికీ శ్రీ వేద హై స్కూల్, కోటగిరి డైరెక్టర్ తెల్ల రవికుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మవారి అపార కరుణాకటాక్షాలు ప్రతి ఇంటిపై ప్రసరించి, గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం, శాంతి, ఆనందం చేకూరాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర బోనాల పండుగ ప్రతి కుటుంబంలో భక్తి, ఐకమత్యం, సోదరభావం, ఆనందోత్సాహాలను నింపాలని కోరారు. అలాగే విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, యువత మంచి మార్గంలో పయనించాలని, రైతులు సమృద్ధిగా పంటలు పండించాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. "బోనాల పండుగ శుభాకాంక్షలు -- అమ్మవారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ కుటుంబంపై ఉండి, ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యంతో మీ జీవితాలు నిండిపోవాలని మనసారా కోరుకుంటున్నాం."

## ప్రజాస్వామ్యానికి స్వేచ్ఛాయుత మీడియా - నిర్భయ జర్నలిజమే వెన్నెముక

- బీఆర్‌ఎస్ పెద్దలు డాక్టర్,,ఎం. ఏ. హకీమ్...

పోతంగల్/, ఆగస్టు 3:/(జన సంఘర్షణ)




ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావాలంటే స్వేచ్ఛాయుత మీడియా, నిర్భయమైన జర్నలిజం అత్యవసరమని ఎం. ఏ. హకీమ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం అనేక మీడియా సంస్థలు తమ ఉనికిని కాపాడుకునేందుకు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నాయని అన్నారు. వార్తను వార్తగా, వాస్తవాలను వాస్తవాలుగా ప్రజల ముందుకు తీసుకురావాల్సిన పరిస్థితులు అనేక సందర్భాల్లో క్లిష్టంగా మారుతున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ప్రజలకు నిజాలను తెలియజేయడం, అధికార వ్యవస్థను జవాబుదారిగా నిలబెట్టడం అని పేర్కొన్నారు. భయభ్రాంతులకు లోనుకాకుండా నిజాలను వెలికితీసి ప్రజల ముందుంచే జర్నలిజం సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. స్వేచ్ఛాయుతమైన, బాధ్యతాయుతమైన మీడియానే ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించగలదని ఆయన అభిప్రాయపడ్డారు.

## పోతంగల్ మండల కేంద్రంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

పోతంగల్, ఆగస్టు 3:




తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే లష్కర్ బోనాల పండుగ సందర్భంగా పోత్తంగల్ మండల కేంద్రంలో భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం. ఏ. హకీమ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి ఇంటిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని, సంస్కృతిని ప్రతిబింబించే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుభిక్షం నెలకొని ప్రజలందరి జీవితాలు ఆనందమయం కావాలని కోరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ లష్కర్ బోనాల పండుగ శుభాకాంక్షలు. డాక్టర్,,ఎం. ఏ. హకీమ్ ఆయన పేర్కొన్నారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co